# 1956, మహిళా, శిశు సంస్థల (లైసెన్సింగు) చట్టం

## 1956లో 105వ చట్టం

(30-12-1956)

మహిళా శిశు సంస్థల లైసెన్సింగు, అందుకు సంబంధించిన విషయాలకు వీలుకలిగించే చట్టం.

భారత గణతంత్ర 7వ సంవత్సరంలో పార్లమెంటు దీనిని చట్టంగా చేయడమయింది. చట్టం క్రింది విధంగా వుంది.

1. సంక్షిప్త శీర్షిక పరిధి, ప్రారంభం.

 (1) ఈ చట్టాన్ని 1656, మహిళా, శిశు సంస్థల (లైసెన్సింగు) చట్టం అని పిలువనగును.

 (2) జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రం మినహా భారత దేశమంతటికీ ఈ చట్టం వర్తిస్తుంది.

 (3) అధికారిక గెజిటులో ప్రకటన ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నియమించదగునట్టి తేదీన రాష్ట్రంలో ఈ చట్టం అమలులోకి వస్తుంది.

2. ఈ చట్టంలో, సందర్భం ఇతర విధంగా కోరితేనేతప్ప, నిర్వచనాలు.

 (ఎ) "శిశువు" అంటే పద్దెనిమిది సంవత్సరాల వయసు నిండని బాలుడు లేదా బాలిక అని అర్థం.

 (బి) "సంస్థ" అంటే మహిళలు, శిశువుల ఆదరణ, సంరక్షణ, పరిరక్షణ కోసం ఏర్పాటు చేసి, నిర్వహించే సంస్థ అని అర్థం.

 (సి) " లైసెన్సింగ్ అథారిటీ" అంటే నిర్దిష్టపరచిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం లేదా అట్టి అధికారి లేదా అధికార వర్గం అని అర్థం.

(డి) "నిర్దిష్టపరచిన" అంటే ఈ చట్టం క్రింద రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నియమావళిని నిర్దిష్టపరచడం అని అర్థం.

(ఇ) "మహిళలు" అంటే పద్దెనిమిది సంవత్సరాల వయసు నిండిన మహిళ అని అర్థం.

3. సంస్థల లైసెన్సింగు :- ఈ చట్టాన్ని ప్రారంభించిన తరువాత, ఏ వ్యక్తీ, ఈ చట్టం క్రింద మంజూరు చేసిన లైసెన్సు షరతుల క్రింద, షరతులను అనుసరించితప్ప ఒక సంస్థను ఏర్పాటు చేయకూడదు లేదా నిర్వహించకూడదు.

4. లైసెన్సు దరఖాస్తు :- ఒక సంస్థను ఏర్పాటు చేయాలనుకునే ప్రతి వ్యక్తీ నిర్దిష్టపరచిన విధంగా అట్టి నమూనా, అట్టి వివరాలతో లైసెన్సింగు అధికారికి దరఖాస్తు చేయాలి.

అయితే, ఈ చట్టం ప్రారంభంలో ఒక సంస్థను నిర్వహించే వ్యక్తికి లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అట్టి ప్రారంభం నుండి మూడు నెలల కాలవ్యవధిని అనుమతించాలి.

5. లైసెన్సు మంజూరు

(1) 4వ విభాగం క్రింద దరఖాస్తును అందుకున్న మీదట, లైసెన్సింగ్ అధికారి అవసరమని భావించినట్టి విచారణను చేసిన మీదట లిఖితపూర్వక ఉత్తరువు ద్వారా లైసెన్సును మంజూరు చేయాలి లేదా తిరస్కరించాలి.

(2) లైసెన్సును తిరస్కరించినపుడు, అట్టి తిరస్కరణకు గల కారణాలను నిర్ణీత నమూనాలో దరఖాస్తుదారునికి తెలియజేయాలి.

(3) ఒక లైసెన్సును వెంటనే ఉపసంహరించిన పక్షంలో తప్ప లైసెన్సులో నిర్దిష్టపరచిన విధంగా అట్టి కాలవ్యవధికి అమలులో వుండాలి. లైసెన్సు సమయం ముగిసే తేదీకి ముందుగా 60 రోజుల లోపల ఇందుకోసం చేసిన దరఖాస్తును లైసెన్సింగు అధికారి సముచితమని భావించునట్లుగా అట్టి కాలానికి నవీకరించవచ్చు :-

అయితే, ముందుగా దరఖాస్తు చేయకపోవడానికి తగిన కారణముందని లైసెన్సింగు అధికారి సంతృప్తి చెందినట్లయితే దాని ముగింపు తేదీకి ముందు 60 రోజుల లోపల దరఖాస్తు చేసినపుడు లైసెన్సును నవీకరించవచ్చు.

(4) ఈ చట్టం క్రింద మంజూరు చేసిన ప్రతి లైసెన్సు నిర్ణీత నమూనాలో వుండాలి. నిర్ణయించదగు విధంగా అట్టి షరతులకు లోబడి వుండాలి.

అయితే, ఆచరణ సాధ్యమైనపుడు ఒక సంస్థ నిర్వహణను మహిళలకు అప్పగించాలని ఏదేని అట్టి షరతు కోరవచ్చు.

(5). ఈ చట్టం క్రింద లైసెన్సు మంజూరు కోసం ఎలాంటి రుసుంను విధించకూడదు.

(6) బదలాయించకూడని లైసెన్సు - ఈ చట్టం క్రింద మంజూరు చేసిన లైసెన్సును బదలాయించకూడదు.

7. లైసెన్సు రద్దు

(1) ఈ చట్టం క్రింద ఎవరేని వ్యక్తికి లైసెన్సును మంజూరు చేసినపుడు ఎవరేని ఏజంటు లేదా అట్టి వ్యక్తి సర్వెంటు చట్టానికి సంబంధించిన ఏవేని షరతులను లేదా ఏవేని నిబంధనలను లేదా దాని క్రింద రూపొందించిన ఏదేని నియమావళిని ఉల్లంఘించినపుడు లేదా ఒక సంస్థ స్థితి, నిర్వహణ లేదా పర్యవేక్షణ విషయంలో లైసెన్సింగు అధికారి సంతృప్తి చెందనపుడు నమోదు చేయవలసిన కారణాల వల్ల ఈ చట్టం క్రింద భరించదగునట్టి ఏదేని ఇతర జరిమానాకు భంగం కలుగకుండా లిఖితపూర్వక ఉత్తరువు ద్వారా లైసెన్సును రద్దు చేయవచ్చు.

అయితే, లైసెన్సును ఎందుకు రద్దు చేయకూడదో ఆ కారణాన్ని తెలియజేయడానికి లైసెన్సుదారుకు ఒక అవకాశం ఇచ్చేంతవరకు అట్టి ఎలాంటి ఉత్తరువునూ జారీ చేయకూడదు.

(2) ఒక సంస్థకు సంబంధించిన లైసెన్సును సదరు ఉపవిభాగం క్రింద రద్దు చేసినపుడు ఆ సంస్థను అట్టి రద్దు తేదీ నుండి పని చేయకుండా నిలిపివేయాలి.

అయితే, రద్దు ఉత్తరువుకు విరుద్ధంగా 8వ విభాగం క్రింద అపీలును దాఖలు పరచినపుడు ఈ క్రింది సందర్భాలలో అట్టి సంస్థను పనిచేయకుండా నిలిపివేయాలి.

(ఎ) అట్టి అపీలును దాఖలు పరచడం కోసం నిర్ణీత కాలవ్యవధి ముగిసిన మీదట సత్వరమే ఎలాంటి అపీలును దాఖలు చేయనపుడు.

(బి) అట్టి అపీలును దాఖలు పరచి, అప్పిలేటు ఉత్తరువు తేదీ నుండి రద్దు ఉత్తరువును సమర్పించినపుడు.

(3) ఒక సంస్థకు సంబంధించిన లైసెన్సును రద్దు చేసిన మీదట అట్టి రద్దు తేదీ నుండి ఆ సంస్థలో వుండే ఎవరేని మహిళ లేదా శిశువును -

(ఎ) సందర్భాన్ని బట్టి, ఆమె లేదా అతని తల్లిదండ్రులు, భర్త లేదా చట్ట సమ్మతమైన సంరక్షకుని సంరక్షణలో వుంచాలని, లేదా

(బి) మరొక సంస్థకు పంపాలని లైసెన్సింగ్ అధికారి ఆదేశించవచ్చు.

8. <u>అపీళ్ళు -</u>

(1) లైసెన్సింగ్ అధికార వర్గం రాష్ట్ర ప్రభుత్వంకాకుండా ఇతరులు అయినపుడు, లైసెన్సును మంజూరు చేసే లేదా లైసెన్సును రద్దు పరచే లైసెన్సింగు అధికారవర్గ ఉత్తరువు ద్వారా నష్టపోయిన ఎవరేని వ్యక్తి, అట్టి రద్దు లేదా తిరస్కరణకు విరుద్ధంగా నిర్దిష్టపరచినట్టి కాలాంతపు రాష్ట్ర ప్రభుత్వానికి అపీలును దాఖలు పరచవచ్చు.

(2) అట్టి అపీలుపై రాష్ట్ర ప్రభుత్వ ఉత్తరువు, అట్టి ఉత్తరువుకు లోబడిమాత్రమే లైసెన్సింగ్ అధికారి ఉత్తరువు అంతిమంగా వుండాలి.

(9) **జరిమానా : -** ఈ చట్టంలోని ఏవేని నిబంధనలను లేదా దాని క్రింద చేసిన ఏదేని నియమాన్ని లేదా ఏవేని లైసెన్సు షరతులను ఉల్లంఘించే ఎవరేని వ్యక్తి మూడు నెలల కాలానికి పొడిగించదగునట్టి జైలు శిక్షతో లేదా రెండు వందల యాభై రూపాయల వరకు పొడిగించదగునట్టి జరిమానాతో లేదా రెండింటికీ శిక్షార్హుడవుతాడు.

(10) ఈ చట్టం కొన్ని సంస్థలకు వర్తించదు. ఈ చట్టంలో వున్నదేదీ ఈ క్రింది సంస్థలకు వర్తించదు.

(ఎ) విద్యాసంస్థలకు అనుబంధించిన లేదా విద్యాసంస్థల నియంత్రణలో వున్న లేదా గుర్తింపుపొందిన హాస్టళ్ళు లేదా వసతి గృహాలు ; లేదా

(బి) 1956, మహిళలు, బాలికల అక్రమ రవాణా అణచివేత చట్టం క్రింద ఏర్పాటు చేసిన ఏదేని సంరక్షక సదనం.

11. నియమావళిని రూపొందించే అధికారం

(1) ఈ చట్టం ప్రయోజనాలను అమలుపరచడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గెజిటులో ప్రకటన ద్వారా నియమావళిని రూపొందించవచ్చు.

(2) ప్రత్యేకంగా, సదరు అధికార సాధారణతకు భంగం కలుగకుండా అట్టి నియమావళిని ఈ క్రింది వాటి నిమిత్తం ఏర్పాటు చేయవచ్చు.

(ఎ) లైసెన్సు కోసం దరఖాస్తు నమూనా, అందులో పొందుపరచవలసిన వివరాలు.

(బి) లైసెన్సు నమూనా, ఎలాంటి షరతులకు లోబడి అట్టి లైసెన్సును మంజూరు చేయవచ్చుననే అంశం.

(సి) సంస్థల నిర్వహణ.

(డి) సంస్థలలోని మహిళలు, పిల్లల ఆహారం, వస్త్రాలు, వసతి, శిక్షణ, సాధారణ ప్రవర్తనకు చెందిన అన్ని అంశాలతోపాటు వారి ఆదరణ, సంరక్షణ, పరిరక్షణ, సంక్షేమం.

(ఇ) సంస్థల తనిఖీ

(ఎఫ్) రిజిస్టర్లు, అకౌంట్ల నిర్వహణ, రిటర్నులు సమర్పించడం, అట్టి అకౌంట్ల ఆడిటు

(జి) మహిళలు, పిల్లలను సంస్థల నుండి పంపడం లేదా ఒక సంస్థ నుండి మరొక సంస్థకు బదిలీ చేయడం

(హెచ్) ఈ చట్టం క్రింద అపీళ్ళను దాఖలు పరచే విధానం, ఏ సమయం లోపల అట్టి అపీళ్ళను దాఖలు పరచాలనే విషయం

(ఐ) ఈ చట్టం క్రింద ఉత్తరువులను, నోటీసులను అందించే విధానం

(జె) నిర్ణయించవలసిన లేదా నిర్ణయించదగునట్టి ఏదేని ఇతర అంశం.

12. రద్దు చేయడం, మినహాయించడం

(1) ఈ చట్టం ఏదేని రాష్ట్రంలో అమలులోకి వచ్చిన తేదీ నుండి అట్టి అమలుకు సరిగ్గా ముందు ఆ రాష్ట్రంలో అమలులో వున్న ఈ చట్టానికి తత్సమానమైన ఏదేని రాష్ట్ర చట్టాన్ని రద్దు చేయాలి.

(2) సదరు (1)వ ఉప-విభాగంలో నిర్దేశించిన ఏదేని రాష్ట్ర చట్టాన్ని ఈ చట్టం ద్వారా రద్దు చేసినప్పటికీ, అట్టి రాష్ట్ర చట్టంలోని నిబంధనల క్రింద చేసినది లేదా తీసుకున్న ఏదేని చర్య (ఇచ్చిన ఏదేని ఆదేశం, ఏదేని రిజిస్టరు, రూపొందించిన నియమం లేదా ఉత్తరువు లేదా విధించిన ఏదేని ఆంక్షతో సహా) ఈ చట్టంలోని నిబంధనలకు అసంగతంగాలేనంత మేరకు అట్టి అంశాన్ని లేదా చర్యను తీసుకున్నప్పుడు సదరు నిబంధనలు అమలులో వున్నట్లుగా ఈ చట్టంలోని నిబంధల క్రింద చేసిన లేదా తీసుకున్న చర్యగా భావించాలి. తదనుసారంగా, ఈ చట్టం క్రింద చేసినది లేదా తీసుకున్న ఏదేని చర్య ద్వారా రద్దు చేసేంత వరకు అమలులో వుండాలి.

వివరణ : ఈ విభాగంలో "రాష్ట్ర చట్టం" అనే పదంలో "ప్రాంతీయ చట్టం" అనే మాట చేరి వుంటుంది.